रजिस्ट्री सं. डी- २२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

[Price : Rs. 43-00 Paise
మూల్యము : రూ. 43-00 పైసలు



हिन्दी ॥ अनुभाग
राजभाषा खण्ड
डा. स. ..........
तारीख..........


# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము


असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं. २ | नई दिल्ली | बुदवार | १३ आक्टोबर, २००४ / ३० बाद्रपद | संण्ड,१३ |
| No. 2 | New Delhi | Wednesday | 13th October, 2004/30 Bhadrapadh | Vol. 13 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | బుధవారము | 13 అక్టోబర్ 2004 / 30 భాద్రపద | సంపుటము 13 |


## MINISTRY OF LAW AND JUSTICE

## LEGISLATIVE DEPARTMENT

**New Delhi, 29th June 2004/12 Ashada, 1926 Saka**

**New Delhi, 16th August, 2004/30 Adika Sravan 1926 Saka**

The Translations in Telugu of the following Acts namely :-

(1) The Central Reserve Police Force Act, 1949 (Act 66 of 1949); (2) The Civil Defence Act,1968 (Act 27 of 1968); (3) The Excise (Malt Liquors) Act, 1890 (Act 13 of 1890); (4) The Indian Independence Pakistan Courts (Pending Proceedings) Act, 1952 (Act 9 of 1952); (5) The National Commission for Minorities Act, 1992 (Act 19 of 1992); (6) The National Trust for Welfare of Persons with Autism, Cerebral Palsy, Mental Retardation and Multiple Disabilities Act, 1999 (Act 44 of 1999); (7) The Small Coins (Offences) Act, 1971 (Act 52 of 1971); (8) The Taxation Laws (Continuation and Validation of Recovery Proceedings) Act, 1964 (Act 11 of 1964) and (9) The Passport (Entry into India) Act, 1920.(Act 34 of 1920) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా :-

(1) కేంద్ర రిజర్వు పోలీసు బల చట్టము, 1949 (1949 లోని 66వ చట్టము); (2) పౌర రక్షణ చట్టము, 1968 (1968 లోని 27వ చట్టము); (3) ఎక్సైజు (మాల్ట్ మద్యముల) చట్టము, 1890 (1890 లోని 13 వ చట్టము); (4) భారత స్వాతంత్ర్య - పాకిస్తాను న్యాయస్థానముల (పెండింగు ప్రొసీడింగుల) చట్టము, 1952 (1952 లోని 9వ చట్టము); (5) జాతీయ అల్ప సంఖ్యాక వర్గముల కమీషను చట్టము, 1992 (1992 లోని 19వ చట్టము); (6) ఆటిజమ్, సెరిబ్రల్ పాల్సి, బుద్ధి మాంద్యత మరియు బహు వికలాంగత కలిగిన వ్యక్తుల సంక్షేమ జాతీయ ట్రస్టు చట్టము, 1999 (1999 లోని 44వ చట్టము); (7) చిన్న నాణెముల (అపరాధముల) చట్టము, 1971 (1971 లోని 52వ చట్టము); (8) పన్ను విధింపు శాసనముల (వసూలు ప్రొసీడింగుల కొనసాగింపు మరియు శాసనమాన్యత) చట్టము, 1964 (1964 లోని 11వ చట్టము) మరియు (9) పాస్‌పోర్టు (భారతదేశములో ప్రవేశము) చట్టము, 1920 (1920 లోని 34వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందు మూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదములను ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# ఎక్సైజు (మాల్టు మద్యముల) చట్టము, 1890
## (1890 లోని 13వ చట్టము)

(28 మార్చి, 1890)

**సముద్ర కస్టమ్సు చట్టము, 1878 లోని స్పిరిటుకు సంబంధించిన కొన్ని నిబంధనలను మాల్టు మద్యమునకు వర్తింపజేయుటకైన చట్టము**

సముద్ర కస్టమ్సు చట్టము, 1878 లోని స్పిరిటుకు సంబంధించిన కొన్ని నిబంధనలను మాల్టు మద్యమునకు వర్తింపజేయుట ఉపయుక్తమైనందున ఈ క్రింది విధముగ ఇందుమూలముగ శాసనము చేయడమైనది. 1878 లోని 8.

1. (1) ఈ చట్టమును ఎక్సైజు (మాల్టు మద్యముల) చట్టము, 1890 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము.

2–5. (ఎక్సైజు చట్టము, 1881 యొక్క సవరణ) ఎక్సైజు చట్టము, 1896 ద్వారా రద్దు చేయడమైనది. 1881 లోని 22.

| | |
|---|---|
| 6–7. (బెంగాలు ఎక్సైజు చట్టము 1878 యొక్క సవరణ)<br>8. (బెంగాలు పరిషత్తు యొక్క శాసన నిర్మాణ ప్రాధికారపు వ్యావృత్తి) | బెంగాలులో, బెంగాలు ఎక్సైజు చట్టము, 1909 (1909 లోని 5వ బెంగాలు చట్టము) ద్వారా మరియు అస్సాములో, తూర్పు బెంగాలు మరియు అస్సాము ఎక్సైజు చట్టము, 1910 (1910 లోని తూర్పు బెంగాలు మరియు అస్సాము 1వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదము ద్వారా రద్దు చేయడమైనది. |

మాల్టు మద్యము ఎగుమతిపై ఎక్సైజు సుంకము వాపసు.

9. 1956 నవంబరు 1వ తేదీకి అవ్యవహితపూర్వము 'ఎ' భాగము రాజ్యములలోను మరియు 'సి' భాగము రాజ్యములలోను చేరియున్న రాజ్యక్షేత్రములలో తయారు చేయబడి, విదేశీ ఓడరేవుకు ఎగుమతి చేయబడిన స్పిరిటుపై చెల్లింపబడిన ఎక్సైజు సుంకపు వాపసు అనుమతించు విషయమునను, అట్టి స్పిరిటు యొక్క పరిమాణము ద్వారా వాపసు క్రమబద్ధపరచు విషయమునను, సముద్ర కస్టమ్సు చట్టము, 1878 యొక్క 150వ పరిచ్ఛేదము నందలి నిబంధనలు, అవి సదరు రాజ్యక్షేత్రములలో మాల్టు నుండి తయారుచేయబడి అట్లు ఎగుమతి చేయబడిన పులిసిన మద్యమునకు వర్తింపజేయబడగలిగినంత మేరకు అట్టి మద్యముపై చెల్లింపబడిన ఎక్సైజు సుంకము వాపసునకు గూడ వర్తింపవలెను. 1878 లోని 8వ చట్టము యొక్క 150వ పరిచ్ఛేదము నందలి నిబంధనలను మాల్టు మద్యమునకు వర్తింపజేయుట.